# చిగురించిన మమత



= రచన: శ్రీ చిల్లా సత్యనారాయణ రెడ్డి =

'అమ్మా! రాధా! మనం మనుషులం దూరమయినా మమతలు దూరం కావు తల్లీ!'

'మనుషులు వేరయినా మన మనసులు వేరు కాలేదు రవిబాబూ'

'మంచిమాట చెప్పావమ్మా! యీ నిర్భాగ్య సోదరుడిమీద నీకెందుకింత దయ చెప్పు.'

'అంతలేసి మాటలనకు అన్నయ్యా! స్వయానా ఒక రక్తం పంచుకొని పుట్టకపోయినా ఒకతల్లి చేతులమీద ప్రేమానురాగాలు పెంచుకుని పెరిగాం! మనం సోదరులం! యీ అవినాభావ సంబంధంనించి మనల్ని ఎవ్వరూ వేరుచెయ్యలేరు. ఆ పవిత్ర బాంధవ్యంలోని మాధుర్యం అనుభవించితేనే గాని తెలియదు.'

'పిచ్చితల్లీ! నువ్వు నమ్మినంత సులభంగా లోకాన్ని నమ్మించగలవా? ఈ యథార్థాన్ని లోకం గుర్తించటానికి కొంత వ్యవధి పడుతుంది. ఛీ! ఛీ! అదేమిటి కన్నీరా?! ఆనందభాష్పాలు కదూ! ఇంతకాలానికి మళ్ళా పరిచయం కల్గిందికదూ!'

ఆమె తల నిమిరాడు లాలనగా.

అతులితమైన ఆనందసాగరపు ఆవలితీరానికి వారి మనోవిపంచికలు సాగిపోయినయ్!

× × ×

ఆరోజు—

అతని అభ్యర్థనమీదట ఆమె ఉత్తరం రాసింది.

మధ్యలో ఒకసారి పరీక్షగా చూసింది.

ఒడ్డూ పొడవూ వుండి చాయనచాయలో విశాలమైన నుదురు, తీర్చిదిద్దిన ముఖం—చూడగానే అతనిమీద ప్రశన్న భావం ఏర్పడిందామెలో!

ఉత్తరం రాస్తూనే ఆమె అనుకుంది, 'పాపం! ఏదో ఒక లోటు ప్రతి ఒక్కరిలోను వుంటూనే వుంటుంది. సృష్టి విలాసమే అంత! అసలు పరిపూర్ణుడైన మానవుడెవరున్నారని? చంద్రునికే వుంది చారెడు మచ్చ! అయినా దూరపు వస్తువుల్ని చూడగలిగిన మనిషి దగ్గరివారిలోనే వున్న అక్షర సముదాయంకేసి చూసినా చదవలేకపోతున్నాడు. చూస్తే విద్యావంతుడిమల్లే అవుపిస్తున్నాడు కాని విధి చిన్నచూపు చూస్తే అతను మాత్రం ఏం చేయగలడు?'

ఆమె భావపరంపర ముగియకముందే అతని వుత్తరం రాసి అతనికిచ్చేసింది.

'థాంక్స్! మీ పేరు' అన్నాడతను.

'రాధ'

'మా చెల్లెలిపేరు రాధే'

'ఏం చేస్తుందామె?'

ఏమో? నాకైనా తెలిస్తేనే కదూ?' అతని వదనంలో విచారభావం వ్యక్తమయింది.

అతని ప్రవర్తన ఆమెకు కొంచెం ఆశ్చర్యం కలిగించినా, అతని వెనుక ఏదో గాథ వుందని గ్రహించింది రాధ.

'మీ పేరు రవిబాబు కదూ'

'మీకెలా తెలుసు?'

'ఉత్తరంలో వుంది.

'ఔనౌను' అన్నాడు కళ్ళజోడు సరిచేసుకుంటూ.

'అనవసరంగా మిమ్మల్ని శ్రమపెట్టాను. దయవుంచండి. శలవ్.'

'పదండి' అని ఆమె అతణ్ని అనుసరించింది.

ఇద్దరూ పోస్టాఫీస్ వదలి బస్‌స్టాప్ దాకా వచ్చారు.

అక్కడ జనసంచారం పలచగా వుంది.

అప్పట్లో బస్ వచ్చే సూచనలేమీ కన్పించలేదు.

పది గంటలైనా శీతకాలపు ఎండ వెచ్చగా కాస్తోంది.

ఇద్దరి మధ్యా మౌనం రాజ్యమేలింది.

'మీ కభ్యంతరం లేకపోతే ఒకసారి మా యింటికి రాగలరా! బాబాయికి పరిచయం చేస్తాను.'

అతని కళ్ళలోకి సూటిగా చూసింది.

'బాబాయి! మంచి ఐ స్పెషలిస్ట్! యీ మధ్యే ఆయన విదేశాలనుంచి వచ్చారు. ఇంతకన్నా ప్రమాదకరమైన కేసులు ట్రీట్ చెయ్యగలరు' అని ఆగింది.

థాంక్స్! మీ అభిమానాన్ని ఏ విధంగా అభినందించాలో తెలీటంలేదు. మరెప్పుడైనా వీలు చూసుకుని వస్తాను.'

'ద్వారకానగర్‌లో మా యిల్లు. ఇన్సూరెన్సు కంపెనీ ప్రక్క బంగళా అన్నమాట. మీరు నిరభ్యంతరంగా రావచ్చు.'

'ఓకే' అనేసి, అప్పుడే వచ్చిన నంబర్ 12 బస్‌లో అతను వెళ్ళిపోయాడు.

అతను వెళ్ళినవేపే చూస్తూ భారంగా నిట్టూర్చింది రాధ.

కొన్ని రోజుల తర్వాత కాలేజీనుంచి వస్తూ రవి జనంమధ్యలో వుండగా చూసింది కాని, అంత రద్దీలో పలకరించే ధైర్యంలేక వూరుకొంది.

అతడామెని చూస్తె సునాయాసంగా వదిలిపెట్టేవాడు కాదుగాని 'చూడకపోవటమే మంచిదయింది' అని అనుకుంది రాధ. ఎందుచేతనంటే ఆమెతో పాటు క్లాస్‌మేట్స్ శశి, వనజ యింకా యిద్దరు ముగ్గురు వస్తున్నారు.

మరో రోజు—!

అనుకోకుండానే బస్ స్టాప్‌లో కలిశారిద్దరూను!

అప్పుడు రాధ చేతిలో పుస్తకాలున్నాయి. బస్ కోసమని ఎదురుతెన్నులు చూస్తూంటే—

'ఏమండీ! బాగున్నారా' అనడిగాడతను.

రాధ నవ్వి వూరుకుంది.

'కాలేజీకి వెడుతున్నారా?'

తల పంకించిం దామె.

'మీరే క్లాసు చదువుతున్నారు?'


MOTORS SEI PUMPS





- Excellant Performance.
- Low Current Consumption.
- Long Life.

**OUR RANGE OF PRODUCTS**

- Electric Meters, Single Phase 1/4 H. P. to 2 H. P. 3. Phase 1/2 H. P. to 20 H. P.
- Centrifugal Pumps
- Demestic Pumps
- Monoblock Sets (3 H. P. to 10 H. P.)

*MANUFACTURERS*

**SOUTHERN ENGINEERING INDUSTRIALS.**

343, AVANASHI ROAD :: COIMBATORE-1,

*Branch:* 30, THAMBU CHETTY STREET, MADRAS-1.

'ఫస్టు క్లాస్.'

'గుడ్'

'మంచి భవిష్యత్తుంది మీకు'

'ఎలా చెప్పగలిగారు ?'

'ఆత్మ విశ్వాసం కొద్దీ'

'అంతగా ఎందుకు నమ్మగలిగారు'

'వ్యక్తిగతమైన స్వభావాన్ని బట్టి'

రాధ వచ్చే నవ్వాపుకుంటూ—

'మా యింటికి రారూ ?' అంది మాట మార్చాలని.

'తప్పకుండా'

'మీరు పనిమీద వెళ్తున్నారా ?'

'అవునండి. యూనివర్సిటీ వెళ్లాలి'

'సాయంత్రం ఏమైనా ప్రోగ్రామా ?'

'ఊహూఁ'

మీరు తప్పక సాయంత్రం 'టీ'కి రావాలి.

'బాబాయి తరఫున కూడా నా స్వాగతం తెలుపుతున్నాను.'

'ఓ యస్ ! బై ఆల్ మీన్స్ !'

'గుడ్ బై !'

'గుడ్ బై!'

ఆమె బస్ ఎక్కగానే పెద్ద రొద చేసుకొంటూ బస్ కదలిపోయింది.

× × ×

గడిచిన కొద్ది దినాల్లోనూ సురేంద్రగారి కుటుంబంతో అత్యంత సన్నిహిత సంబంధ బాంధవ్యాన్ని యేర్పరచుకున్నాడు రవి.

అతణ్ని ఒక్క రోజుగనక చూడక పోయినట్లయితే ఎన్నో రోజు లయినట్లు భావిస్తారు. ఆ కుటుంబమంతాను !

రాధ సంగతి చెప్పనక్కరలేదు. వారిరువురిమధ్యా యిప్పు డే విధమయిన అరమరకలూ లేవు, స్నేహపూర్వకమైన సౌజన్యం వెల్లి విరిస్తూ పరస్పరం ఒకరి హృదయాన్ని యింకొకరు క్షుణ్ణంగా అర్థం చేసుకో గలిగారు.

రాధలో తన స్వంత చెల్లెలిలా చూసుకుంటూ ఒక విధమైన అనుభూతిని పొందుతాడు రవి.

పొంగులు వారే ప్రేమతో సోదర వాత్సల్యాన్ని జుర్రుకుంటోంది రాధ.

సురేంద్రగారు చూపే ఆప్యాయతానురాగాలలో 'తను తనవారికి దూరమయ్యానే' అనే చింతకి దూరమవ్వ గలిగాడు రవి.

యిటువంటి పరిస్థితుల్లోనే రాధ కాకినాడలో వుంటున్న తన తల్లిగారికి సుదీర్ఘమైన ఉత్తరాలు రాస్తుండేది.

ఆ ఉత్తరాల్లోను కూడా రవిబాబు ప్రసక్తి వస్తూ వుండేది.

ఆమె తల్లి ఆనందమయి ప్రత్యక్షంగా అతణ్ని చూడకపోయినా పరోక్షంగా చూస్తున్నట్లే భావించేది. కట్టలు త్రెంచుకున్న వాత్సల్యం అతణ్ని కూడా చూడాలన్న కౌతుకాన్ని అప్పుడప్పుడూ కనబరుస్తూనే వుండేది.

యీ అపరిచిత బాంధవ్యం వారిని యింత ఉపక్ళృప్త స్థితికి గొనిపోయింది.

కాలగమనంలో మరి కొన్ని మార్పులూ చేర్పులూ కలిగాయి.

× × ×

ఆ రోజు

రవిబాబుని ఆపరేషన్ థియేటర్ నించి తీసుకొచ్చి బెడ్ మీద వేశారు.

ఆపరేషన్ చేసి కొన్ని గంటలయినా అతని కింకా వంటి మీద స్పృహ రాలేదు.

అతనికి ప్రపంచంతో సంబంధ మేర్పడేసరికి అతని కళ్ళకి బలమైన కట్లు కట్టబడి వుండటంచేత రాత్రి, పగలు మధ్యవున్న భేదాన్ని గుర్తించలేని వున్నాడు.

ఆ నిశ్శబ్ద గంభీర వాతావరణంలో ఒంటరితన అనుభవిస్తూ తన జీవితానికి అర్థాన్ని వెతుక్క బాధగా మూలిగాడు రవి.

యింతలో పరిచయమైన మెత్తని అడుగుల వినిపించి ఎవరో తనని సమీపిస్తున్నట్లు గ్రహించా రవి.

'రాధ దగ్గర్లో స్టూలు లాక్కొని కూర్చుంది.

'ఎవరూ' అడిగాడు రవి.

'నేను'

'రాధా'




Manufacturing ¾ H.P. 20 H.P.—3 Phase RPM Motors 960, 1450 & 2890 Monoblock Sets 2 H.P. to 20 H.P.3 Phase ½ HP. to 2 HP.

*Dealers in Madras City:*—UNITED AGENCIES, 96, Arminian Street, Madras-1.
POPULAR ELECRICALS, 329, Thambu Chetty St, Madras-1.,

Sole Agents for Eastwhile Hyderabad & Maharashtra State, M/s. Vijai, Agencies 24, Market Road, Secundarabad-3.

*Agents for Cuddappah Dt:*—
M/S. V. S REDDY & CO.,
4/192, Dr. Ayyaswami Pillai St.,
Cuddapah (A.P.)

'అవును పిన్నీ.'

'ఏరా! రవీ! తీసావా ?'

'లేదమ్మా! నే తీయలేదు.'

'నిజం చెప్పు? తీసావా? లేదా?'

'నే తియ్యలేదమ్మా! వాడు కల్పించి చెబుతున్నాడు.'

'చూసావుటే... చూసావుటే... అయ్యో! అయ్యో!' నోరు నొక్కుకుంది కామ్మగారు.

'కల్పించి చెబుతున్నాడేం'... అంటూ ఆమె వెన్ను మీద గట్టిగా చరిచింది. నర నరాలు జివ్వున లాగినట్లయ్యాయి.

'ఎక్కడ దాచావ్! చెబుతావా ? చెప్పవా ?'

రెండూ చెంపలూ కందిపోతున్నాయి.

కళ్ళు బైర్లు కమ్మి తల దిమ్మెర పోతోంది.

అమ్మ జుట్టు పట్టుకుని గుంజుతూ—

'చెప్పవు కదూ...నడు బయటికి. మళ్ళీ యీ గుమ్మంలో కాలు పెట్టావంటే ఒళ్ళు ఒలిచేస్తాను...' అంటూ నా రెక్క చేత బుచ్చుకుని బర బర బయటికి యీడ్చుకుంటూ పోయి గభాలున లోపల తలుపు మూసుకుంది.

అంత సేపు బిత్తరపోయి చూస్తున్న రాధమ్మ జాలిగా తన కొంగుతో నా కన్నీరు తుడిచి చెంపలు రాసింది.

ఆప్యాయంగా నాతని లాలించుకుని కాపురమని ఏడ్చాను.

వింటున్న రాధ కళ్ళవెంట అశ్రువులు జలజలా రాలుతున్నాయి.

రవిబాబు తనధోరణిలో తనున్నాడు.

'ఆనాటితో నాకూ ఆ యింటికి వున్న ఋణం కాస్తా తీరిపోయింది' అని భారంగా నిట్టూర్చాడు.

ఇంత సేపు దుఃఖాన్ని దిగమ్రింగుకొని, ఎలాగో తమాయించుకుని వున్న రాధ యిక పూర్తిగా సహనాన్ని కోల్పోయింది.

'కాని ఆ నిర్భాగ్య సోదరి నీ సమక్షంలోనే వుందంటే నమ్ముతావా! అన్నయ్యా!' అంది గద్గదకంఠంగా.

'అమ్మా! రాధా! నిజంగా నువ్వు నా రాధవా! తల్లీ! చెప్పావు కాదేమమ్మా! యిన్నాళ్ళూ యీ పాపిష్టి కళ్ళతో చూస్తూనే వున్నాను. కాని గుర్తించలేకపోయాను. భగవాన్! ఇది ఎటువంటి విచిత్ర సంఘటన! ఏనాటి అనుబంధమిది! ఏనాటి మమతాబంధమిది...' అని, ఆనందపారవశ్యంలో ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుని గుండె నిమురుకున్నాడు అందసోదరుడైన రవి.


'మనుషులం వేరయినా మన మనసులు వేరు కాలేదు రవిబాబూ' అందామె.

'మనుషులం దూరమైనా మనసులు దూరం కావు తల్లీ' అన్నాడు రవి వాత్సల్యంతో.

బరువు తీరిన హృదయంతో అతని హృదయం మీద వాలిపోయింది రాధ.

(తరువాయి ప్రక్క పేజీలో)

# యథార్థం



- రచన: శ్రీ అడపా రామకృష్ణశ్రీ -

పైను చీకటాయే లోకం చెలరేగే నాలో శోకం......అంటూ ఆ మధ్య రేడియోలో అకస్మాత్తుగా వినవచ్చింది గద్గదమైన స్వరంతో!

మమతలు పెంచుకొని, అనురాగా లనుభవించి ప్రేమామృతంలో పరవశిస్తున్న రోజుల్లో ఆ యిద్దరి గాఢ ప్రేమికుల మధ్య వియోగం ఏర్పడినప్పుడు ఆశలు చంపుకొని విరక్తిగా శోకించినప్పుడు లేచే హృదయ విదారకమైన కర్కశపు వినాదం. ఆ గానం.

లోకం పెను చీకటవుతుందా? అంటే.

అసంభవ మనుకోవచ్చు, కాని కాళరాత్రి కటిక చీకటిలో మాత్రం ప్రేమికుల మధ్య సంభవమే!

లోతైన బావియందు చీకటిగా నున్నంత వరకు ప్రపంచమంతా చీకటిమయమేనని ఓ మూగజీవి తలపోస్తుందట.

ప్రేమికుల ప్రేమ ఫలించకపోతే లోకం గ్రుడ్డి గానిక్రింద జమకడ్తారు.

గుడ్డివాడికి లోకమంతా అంధకార బంధురమే మరి.

అరుణుని కిరణాలు కరువైతే మాత్రం లోకమంతా పెను చీకటౌతుంది.

సాగరం సందడి చేస్తూ ఉగ్రరూపం దాల్చుతుంది. వాయువు సుడిగాలిగా మారుతుంది. పంచభూతాలు ఒక్కసారిగా విజృంభిస్తాయి.

ప్రకృతి భీభత్సమైపోతుంది.

అలాంటి అల్లకల్లోలంలో యే జీవికైనా ప్రశాంతత లభిస్తుందా?

ప్చ్! లభ్యమవదు!

అంటే ప్రేమికులమధ్య చెలరేగే చైతన్యం వలన మహా గంభీరమైన ఈ స్రవంతిలో

---

అతులితమైన ఆనందానురాగాలతో, అలౌకికమైన ప్రేమానురాగాలలో వారి మనసులు తేలిపోయాయి.

ఈ సమస్త ప్రపంచాన్నే తృణీకరించిన వారికి ఆ నిస్తబ్ధ గంభీర వాతావరణంలో వారి గుండెలు మ్రోగిన చప్పుడు మినహా వారి కింకేమీ అంతుపట్టలేదు.

- అలా తన్మయావస్థలో ఎంతసేపున్నారో వారికే తెలీదు.

'అప్రయత్నంగా తలెత్తి చూసిన రాధ—అప్రతిభురాలే అయింది!

ఎదురుగా కన్నీరు కారుస్తూ...నిస్సహాయురాలై వాత్సల్యం కురిపిస్తున్న వ్యక్తి—వారి తల్లి ఆనందమయి!!

(పూజ్యులైన మాతృశ్రీ పాదపద్మాలకు అంకితం)